क्षितज - पुं० భూమ్యాకాశములు కలియు చున్నట్టుతోచురేఖ ; క్షితిజము; వాన పాము; మంగళగ్రహము; వృక్షము.

क्षिप्र - क्रि०वि० శీఘ్రముగా; वि० వేగముగా పోవునట్టి.

क्षीर - पुं० दूध ; పాలు; క్షీరము.

क्षुधित - वि० भूखा ; ఆకలిగొన్న.

क्षुर - पुं० మంగలికత్తి.

क्षेत्रफल - पुं० విస్తీర్ణము.

क्षेपक - वि० నెట్టువాడు; చిమ్మువాడు; కలసిన; క్షేపనము; పైన కలసిన భాగము.

क्षोभ - पुं० కలత; వ్యాకులత; భయము.

क्षौर - पुं० క్షవరము; తలగొరిగించుకొనుట.

ख

खंखर -वि० పాడుపడిన; నిర్జనమైన; బోలుగా నున్న; శూన్యమగు.

खँखार - पुं० కళ్ళె.

खँखारना - अ०क्रि० కాండ్రించి ఉమ్మి వేయుట; సంకేత సూచకముగా సకిలించుట లేక దగ్గుట.

खंगहा - पुं० गैडा ; ఖడ్గమృగము.

खंगना - अ०क्रि० తగ్గుట; లోటువచ్చుట.

खंजन - पुं० కాటుక పిట్ట.

खंजरी - स्त्री० ఖంజిరా; వాద్య విశేషము; ఖంజిరి.

खंड -पुं० విభాగము; ఖండము; అధ్యాయము -భాగము; కలకండ; ఖడ్గము; చక్కెర.

खंडन - पुं० ఖండించుట; విరుచుట.

खंडहर - पुं० ధ్వంసావశేషము; పాడుపడిన ఊరు లేక ఇల్లు.

खंदक - पुं० కందకము.

खंधार -पुं० चौकी ; సేనలు విడియుచోటు; శిబిరము; డేరా.

खंधियाना - स०क्रि० ఖాళీచేయుట.

खंभ ; खंभा - पुं० స్తంభము; పోటి; ఆధారము.

खखारना -अ०क्रि० కళ్ళెపడునట్లు కాండ్రించుట; కాండ్రించి ఉమ్మివేయుట.

खग - पुं० పిట్ట; పక్షి.

खचाखच - क्रि०वि० टसाटस ; క్రిక్కిరిసి యుండు; పూర్తిగా నిండిన.

खचाना - स०क्रि० చెక్కుట; చిత్రించుట; రత్నములు మొ॥ పొదుగుట; త్వరత్వరగా వ్రాయుట.

खचित - वि० చెక్కబడిన; పొదగబడిన.

खच्चर - पुं० కంచరగాడిద.

खजानची - पुं० కోశాధిపతి.

खजाना - पुं० ఖజానా; ధనాగారము.

खजुराही - स्त्री० ఖర్జూరపు తోట.

खजूर - पुं० ఖర్జూరము; చిట్టీ.

खजोहरा - पुं० గొంగళి పురుగు.

खटसे - क्रि०वि० తక్షణము; తత్కాలము; వెంటనే.

खटकना - अ०क्रि० సరిపడకపోవుట; నచ్చక పోవుట; కలహము; పొసగుట; ఖటఖట మని ధ్వని వచ్చుట; అప్రియ మగుట.

खटका - पुं० తలుపు గొళ్ళెము; గొళ్ళెము; తలుపుకొట్టిన ధ్వని; భయము; చింత; సంకోచము.

खटखटाना-स०क्रि० ఖటుఖటుమని తలుపు కొట్టిన ధ్వని; దేనినైన చేతితో తట్టుట; జ్ఞప్తిచేయుట.

खटमल - पुं० నల్లి.

खटमिट्टा; खटमीठा - वि० పులుపు - తీపి కలసిన రుచిగల; పుల్ల పుల్లని; తియ్య తియ్యని.

खटराग - पुं० జగడము; జంజాటము ; తంటా; పనికిరాని వస్తువులు.

खटाई - स्त्री० పులుపు; పులుపుదనము.

खटापट ; खटापटी - स्त्री० జగడము; విరోధము; పోట్లాట.

खटाव - पुं० నిర్వాహణ; జీవనము.

खटास - स्त्री० పులుపు पुं० పునుగు పిల్లి; అడవి పిల్లి.

खटिया - स्त्री० చిన్నమంచము.

खटेला - पुं० ఉయ్యాల మంచెము (చిన్న పిల్లలకు).

खट्टा - वि० పుల్లని.

खट्टा होना-पुं० కోపగించుట; కుపితుడగుట.

खटवा - स्त्री० दे० खटिया.

खडकना - अ०क्रि० दे० खटकना.

खडबडाना - अ०क्रि० గాబరా పడుట; గల్లంతు పడుట; కలవరపడుట.

खडबीहड - वि० ఎగుడు దిగుడుగానున్న; కఠినమైన.

खडसान - पुं० खरसान ; సానరాయి.

खडा - वि० నిలబడిన; నిలుచున్న; సిద్ధమైన; అమలులోనున్న; అపక్వము.

खडाऊँ - स्त्री० పావుకోళ్ళు; పాదుకలు.

खडिया - स्त्री० సీమసున్నపు ముక్క.

खडी बोली - स्त्री० ఆధునిక హిందీ రూపము; చలామణిలోనున్న హిందీ రూపము.

खड्ग - पुं०दे० तलवार.

खत - पुं० గాయము.

खत - पुं० ఉత్తరము; జాబు; గడ్డము మీది వెంట్రుకలు; క్షౌరము.

खतकिताबत - स्त्री० ఉత్తర ప్రత్యుత్తరములు; పత్రవ్యవహారము.

खतम - पुं० సమాప్తి; ముగింపు.

खतरनाक - वि० భయంకరమైన; అపాయకరమైన.

खतरा - पुं० అపాయము; గండము; జంకు.

खता-स्त्री०कसूर; అపరాధము; పొరపాటు; మోసము; పాపము.

खतावार - वि० అపరాధి; పాపి.

खतियाना - स०क्रि० పద్దువ్రాయుట.

खतियौनी - स्त्री० खाता बही ; ఆవర్జా.

खतीब-पुं०వక్త; ధర్మోపదేశము చేయువాడు.

खत्ता - पुं० పాతర; గుంట లేక గొయ్యి.
खत्म - वि० पुं० दे० खतम.
खत्री - पुं० క్షత్రియులయందొక తెగ.
खदीजा - स्त्री० హజరత్ ముహమ్మద్ మొదటి భార్య.
खदेडना ; खदेरना - स०क्रि० బయటకు నెట్టుట; పారద్రోలుట; బలవంతాన గెంటుట.
खद्योत -पुं०మిణుగురు పురుగు; సూర్యుడు.
खनन - पुं० ఖననము; త్రవ్విపూడ్చుట.
खनना - स०क्रि० త్రవ్వుట.
खनि - स्त्री० గని; గుహ; గొయ్యి.
खनिज - पुं० ధాతువు; ఖనిజము; वि० గని నుండి బయటకు తీసినది.
खपची - स्त्री०సన్నని వెదురు చువ్వ లేక బద్ద.
खपडा - पुं० పెంకు; కుండపెంకు; తాబేటి పుర్రె.
खपडी - स्त्री० खोपडी ; పుర్రె; చిల్లపెంకు; ఒక విధమగు మట్టిపాత్ర.
खपडैल - स्त्री० दे० खपरैल.
खपत; खपती - स्त्री० అమ్మకము; ఖర్చు.
खपना-पुं० ఖర్చు అగుట; ఉపయోగపడుట.
खपरैल - पुं० పెంకు; పెంకు కప్పు; పెంకు టిల్లు.
खपाना - स०क्रि० ఉపయోగించుట; నిర్వాహము చేయుట; ఖర్చుపెట్టుట.
खप्पड या खप्पर-पुं० తలపుర్రె; భిక్షాపాత్ర.
खफा - वि० క్రోధించిన; కుపిలుడైన.
खबर -स्त्री० సమాచారము; వార్త; సందేశము; జాడ.
खबरगीर - पुं० గుప్తచారుడు; సాయము చేయువాడు.
खबरदार - वि० హెచ్చరిక గల; ముందు జాగ్రత్తగల.
खबरदारी - स्त्री० మెలుకువ; హెచ్చరిక.
खबरलेना - पुं० సమాచార మెరుగుట; దండించుట.
खब्त - पुं० सनक ; వ్యామోహము; పిచ్చి ; వెర్రి.
खब्ती - वि० पागल ; పిచ్చివాడు.
खम्माच - स्त्री० ఒకరాగము; (సంగీతము)
खम्र - पुं० మద్యము; సారాయి.
खयाल - पुं० दे० ख्याल.
खर - पुं० గాడిద; పదును; వాడియైన; తీక్ష్ణమైన; ఒక రాక్షసుడు.
खरगोश - पुं० కుందేలు.
खरच - पुं० ఖర్చు.
खरचना - स०क्रि० ఖర్చుపెట్టుట.
खरचा - पुं० ఖర్చు; పెట్టుబడి; ఖర్చు.
खरतल - वि० ప్రచండమైన; స్పష్టవాది;

నిష్కపటి.

खरब - वि॰ వంద వందలకోట్ల సంఖ్య ; 1,00,00,00,00,000.

खरबूज ; खरबूजा - पुं॰ పుచ్చకాయ.

खरभरना - अ॰क्रि॰ గలభా జరుగుట; అల్లరి జరుగుట.

खरल - पुं॰ కల్వము; మందులునూరు కల్వము.

खरहरा - पुं॰ పాలికట్టు; గుఱ్ఱముల వెంట్రుకలను శుభ్రపరచు ఒక విధమగు దువ్వెన.

खरहा - पुं॰ కుందేలు.

खरा - वि॰ శుద్ధమైన; తీక్షణమైన; కల్తీలేని.

खराई - स्त्री॰; శుద్ధత; నిజాయితీ; మంచితనము; **खरापन**-पुं॰ నిష్కళంకత.

खराद - पुं॰చిత్రిక; తరిమినపట్టు సాధనము.

खरादना - स॰क्रि॰ చిత్రికపట్టుట; తరిమిన పట్టుట.

खराब - वि॰ बुरा ; చెడు; చెడ్డ; దిక్కుమాలిన; నీతిలేని.

खराबी - स्त्री॰ बुराई ; దోషము; ధ్వంసము; నాశము.

खरास - स्त्री॰ పిండి తిరుగలి.

खरिया- पुं॰ సీమసున్నము; జోలె; వలసంచి.

खरिहान - पुं॰ కళ్ళము; రాశి.

खरी - स्त्री॰ ఆడగాడిద ; సీమసున్నము.

खरीद - स्त्री॰ క్రయము; కొనుబడి; కొన్న వస్తువు.

खरीदना - स॰क्रि॰ కొనుట.

खरीदार ; खरीद्दार - पुं॰ గ్రాహకుడు; కొనువాడు.

खरीदारी - स्त्री॰ కొనుబడి.

खरीफ - स्त्री॰ జూన్ 4 జనవరి మధ్య కాలమున వచ్చుపంట.

खरोंचना ; खरोटना - स॰क्रि॰ గోకుట; గీరుట.

खर्च ; खर्चा - वि॰ ఖర్చు; వ్యయము; పెట్టుబడి ఖర్చు.

खर्चीला - वि॰ అమితముగా ఖర్చుచేయువాడు; దుబారా ఖర్చు చేయువాడు.

खर्जूर - पुं॰ खजूर ; ఖర్జూరము; వెండి; తేలు.

खर्व - पुं॰ కుబేరుని నిధి; భగ్న అంగము గలవాడు; పొట్టి; చిన్న వికలాంగుడు.

खर्रा - पुं॰ పెద్ద చిట్టా; ఒక విధమగు చర్మ రోగము.

खर्राट - पुं॰ గురక.

खल - पुं॰ నీచుడు; ఖలుడు; ధూర్తుడు; కళ్ళము.

खलना - अ.क्रि॰ చెడ్డగా అనిపించుట; మనస్సునొచ్చుట. **स॰क्रि॰** కల్వములో

మందునూరుట.

खलबली - स्त्री॰ గందరగోళము; కలవరము; వ్యాకులత.

खलल - पुं॰ అడ్డు; అడ్డంకి.

खलवत - स्त्री॰ ఏకాంతవాసము; నిర్జన స్థానము.

खलवत खाना - पुं॰ మంత్రణా గృహము; స్త్రీలు విశ్రమించు స్థానము.

खलासी - स्त्री॰ ముక్తి; నివృత్తి; విడుదల; ఓడలు; పడవలు మొదలగు వానిలో పని చేయువాడు; గుడారములు వేయు నౌకరు.

खलियान - पुं॰ కళ్ళము; రాశి.

खलिहान - पुं॰दे॰ खलियान.

खली - स्त्री॰ గానుగ పిండి; తెలగపిండి (చెక్క)

खलीक - वि॰ సజ్జనుడు; కలుపుగోరు మనిషి; గుణవంతుడు.

खलीज - स्त्री॰ खाडी ; ఖాతము.

खलीता - पुं॰ दे॰ खरीता.

खलील - पुं॰ నిజమైన మిత్రుడు.

खल्क - स्त्री॰ జీవరాశి; సృష్టి; ప్రపంచము.

खवैया - पुं॰ తినువాడు; తిండిబోతు.

खस - स्त्री॰ వట్టివేరు.

खसकना - अ॰क्रि॰ दे॰ खिसकना.

खसना - अ॰क्रि॰ రాలుట; జారుట.

खसोटना-स॰क्रि॰ नोचना; దోచుకొనుట; లూటీ చేయుట; బలాత్కారముగా లాక్కొనుట; పెకలించుట.

खस्सी - पुं॰ మేకపోతు.

खाँ - पुं॰ खान ; పఠానులకు ఒక బిరుదు; జాగీరుదారు.

खाँचा - पुं॰ పెద్దగంప.

खाँड - स्त्री॰ శుభ్రము చేయని పంచదార; కండసారపంచదార లేక బెల్లము; గొయ్యి.

खाँसना - अ॰क्रि॰ దగ్గుట.

खाँसी - स्त्री॰ దగ్గు.

खाई - स्त्री॰ కందకము.

खाऊ - वि॰ खवैया ; తిండిబోతు.

खाक - स्त्री॰ మట్టి; బూది; బూడిద; वि॰ తుచ్ఛమైన; क्रि॰वि॰ ఏమియు లేదు.

खाकसार - वि॰ తుచ్ఛమైన; అణుకువగల; దీనుడు; पुं॰ మహమ్మదీయులలో ఒక తెగ.

खाकसारी - स्त्री॰ దైన్యము; వినమ్రత.

खाका - पुं॰ రేఖాచిత్రము; నకలు; ముసాయిదా.

खाकी - वि॰ బూడిద వన్నెగల; మట్టి వన్నెగల; మట్టికి సంబంధించిన.

खाज - स्त्री॰ తీట; దురద పెట్టు గజ్జి.

खाजा - पुं॰ కాజా; ఒక విధమగు మిఠాయి.

खार - स्त्री॰ चारपाई ; మంచము.

खाडी - स्त्री॰ అఖాతము - మూడువైపులా భూమిచే చుట్టబడి వుండెడి సముద్రపు విభాగము. (ఉదా : బంగాళా ఖాతము)

खात - पुं॰ చెరువు; గొయ్యి; నుయ్యి; అగడ్త; త్రవ్వకము.

खातमा - पुं॰ సమాప్తి; మృత్యువు.

खाता - पुं॰ జమాఖర్చుపద్దు; ధాన్యపు పాతర; వడ్లగాదె; ఆవర్జా పుస్తకము; చెరువు.

खातिमा - पुं॰ दे॰ खातमा.

खातिर - स्त्री॰ ఆదరము; గౌరవము; సత్కారము. अव्य॰ కొరకు; కై.

खातिरजमा - स्त्री॰ సంతోషము; సంతుష్టి; ఓదార్పు; ఉల్లాసము.

खातिरदार - वि॰ సత్కరించువాడు.

खातिरदारी - स्त्री॰ అతిథి సత్కారము; మర్యాద.

खातिरी - स्त्री॰ दे॰ खातिरदारी.

खाती - स्त्री॰ గొయ్యి; पुं॰ వడ్రంగి; ఉప్పర జాతి.

खातून - स्त्री॰ గొప్ప వంశపు మహిళ; గౌరవించదగిన స్త్రీ.

खाद - स्त्री॰ ఎరువు.

खादी - स्त्री॰ ఖద్దరు.

खान-पान - पुं॰ భోజనాదులు.

खान - पुं॰ పఠానుల బిరుదు; నాయకుడు; ధనవంతుడు.

खानगी - स्त्री॰ వేశ్య वि॰ घरेलू ; ఇంటి సంబంధమైన; స్వంతమగు; వ్యక్తిగతమైన.

खानदान - पुं॰ వంశము; కులము.

खानदानी - पुं॰ మంచి కుటుంబమున జన్మించిన.

खानसामाँ - पुं॰ ఆంగ్లేయులకు; ముసల్మానులకు వంట చేయువాడు; వంటవాడు.

खाना - पुं॰ భోజనము; स॰क्रि॰ తినుట; భోంచేయుట; కాజేయుట; లంచగొండితనము ద్వారా ధనోపార్జన చేయుట; నష్టపరచుట.

खाना-पीना - पुं॰ భోజనాదులు; అన్నపానములు.

खाना-पीना - पुं॰ అన్నపానములు.

खामोश - वि॰ నిశ్శబ్దము; మౌనము వహించిన.

खामोशी -स्त्री॰चुप्पी; నిశ్శబ్దత; మౌనము.

खारिज - वि॰ వేరైన; బహిష్కృతమైన; వెడలగొట్టబడిన.

खाल - स्त्री॰ చర్మము; తోలు; బెరడు; కమ్మరి తిత్తి; పల్లపు భూమి.

खालसा - पुं॰ సిక్కులకు చెందిన ఒక తెగ. वि॰ శుద్ధమైన; ప్రభుత్వ సంబంధమైన;

రాజ్యమునకు సంబంధించిన.
खाला - स्त्री॰ పినతల్లి (తల్లి చెల్లెలు).
खालिस - वि॰ విశుద్ధమైన; కల్తీలేని.
खाली - वि॰ ఖాళీ; రిక్తమైన; अव्य॰ కేవలము; వట్టి.
खालू - पुं॰ मौसा ; తల్లి సోదరి భర్త.
खाविंद - पुं॰ యజమాని; భర్త; పతి.
खास - वि॰ ముఖ్యమైన; ముఖ్యముగు; విశేషించి, విశిష్టమైన.
खासकर - वि॰ విశేషించి.
खासियत - स्त्री॰ విశిష్టత; వైశేష్యము.
खिंचना - अ॰क्रि॰ ఆకర్షింపబడుట; లాగబడుట; పీల్చబడుట; ఇంకిపోవుట; ప్రేమ జనించుట.
खिंचाई - स्त्री॰ ఆకర్షణ; పీల్చుట; లాగులేక ఈడ్పు కూలి.
खिंचाव - पुं॰ ఆకర్షింపబడుట; లాగుడు; ఈడ్పు; బిగింపు.
खिचडी - स्त्री॰ పులగము.
खिजाब - पुं॰ తెల్ల వెంట్రుకలను నలుపు చేయు రంగు.
खिझाना - स॰क्रि॰ కోపము తెప్పించుట; విసిగించుట.
खिडकी - स्त्री॰ కిటికి; కోట రహస్య మార్గము.
खिताब - पुं॰ బిరుదు; పదవి.
खिदमत - स्त्री॰ సేవ; చాకిరి; ఊడిగము.
खिदमतगार - पुं॰ సేవకుడు; నౌకరు.
खिदमतगारी - स्त्री॰ సేవ; నౌకరి; దాస్యవృత్తి.
खिन्न - वि॰ భిన్నమైన; దుఃఖముగల; చింతగల.
खिलना - अ॰क्रि॰ వికసించుట; సంతసించుట; అందముగా కనిపించుట.
खिलवत - स्त्री॰ నిర్జనస్థానము; ఏకాంతము.
खिलाडी - वि॰ ఆటగాడు.
खिलाना - स॰क्रि॰ ఆడించుట; తినిపించుట; వికసింపజేయుట.
खिलाफ - पुं॰ విరుద్ధమైన; వ్యతిరేకమైన; విపరీతము.
खिलाफत - स्त्री॰ ఖలీఫా పదవి; వారసత్వము (ఖలీఫా పదవికి)
खिलाफी - स्त्री॰ విరోధము; వ్యతిరేకత.
खिलौना - पुं॰ ఆటబొమ్మ.
खिल्ली - स्त्री॰ కిళ్ళీ; పరిహాసము; ఎగతాళి.
खिसकना - अ॰क्रि॰ జారుకొనుట; నిశ్శబ్దముగా తప్పుకొనుట.
खिसलना-अ॰क्रि॰फिसलना; జారుట.
खींचना - स॰क्रि॰ లాగుట; ఈడ్చుట; గీయుట; (గీత, చిత్రము)
खीज - स्त्री॰ విసుగు; కోపము; చిరాకు.

खीजना - अ०क्रि० విసుగుట; కస్సుబుస్సు మనుట; కోపగించుట.

खीझ - स्त्री० दे० खीज.

खीमा - पुं० दे० खेमा.

खीर - स्त्री० పరమాన్నము; క్షీరాన్నము.

खीरा - पुं० ఒక విధమగు దోసకాయ.

खील -स्त्री० పెద్దమేకు, గుసపము, పేలాలు.

खीस - स्त्री० కోపము, లజ్జ, ఇకిలింపు, నాశము, वि० ధ్వంసమైన.

खीसना - अ०क्रि० విస్పష్టమగుట, నాశ మగుట.

खुजलाना - अ०क्रि० దురద పెట్టుట. स०क्रि० గోకుట, గీకుట.

खुजलाहट - स्त्री० దురద.

खुजली - स्त्री० దురద, గజ్జి.

खुटाई - स्त्री० खोटापन ; దోషము.

खुद - वि० స్వయముగ, స్వయము.

खुद-ब-खुद - क्रि०वि० తనంతట తానే, తనకు తానే.

खुद-कशी ; खुद-कुशी - स्त्री० ఆత్మ హత్య.

खुद-गरज - वि० స్వార్థపరుడు.

खुद-मुख्तार - वि० సర్వస్వతంత్రుడు; ఎవనికి లోబడనివాడు.

खुदरा - पुं० చిల్లరవస్తువులు.

खुदसरी - स्त्री० మొండిపట్టుదల.

खुदा - पुं० భగవంతుడు.

खुधाई - स्त्री० దైవత్వము.

खुदाई - स्त्री० త్రవ్వకము.

खुदाताला - पुं० భగవంతుడు.

खुदा-हाफिज - अव्य० భగవంతుడే రక్షకుడు. (వీడ్కోలు సమయమున పలుకు పదము)

खुदी - स्त्री०అహంకారము; అహంభావము; స్వార్థపరత.

खुफिया - वि० గుప్తమైన; గుప్తముగానున్న.

खुर - पुं० గిట్ట.

खुरचना - स०क्रि० గీకుట, గీరుట, తురు ముట.

खुरदरा - पुं० గరుకుగానున్న; ఎగుడు దిగుడుగానున్న.

खुरपा - पुं० డోకుడు పార; తవ్వుకోల.

खुरपी - स्त्री० చిన్నడోకుడు పార; చిన్న తవ్వుకోల.

खुराक - स्त्री० ఆహారము; భోజనము; మందుమోతాదు.

खुर्द - वि० చిన్న.

खुरटि - पुं० గురక.

खुलना - अ०क्रि० తెరుచుకొనుట; విడి పోవుట.

खुला - वि० స్పష్టమైన; అడ్డులేని; వెల్లడియైన; విశాలమైన.

खुलासा - पुं० సారాంశము; సంక్షేపము. वि०అడ్డులేని; వెల్లడియైన.

खुल्लमखुल्ला - क्रि०वि० బాహాటముగా; బహిరంగముగా; స్పష్టముగా.

खुश व खुर्रम - वि० खुशहाल ; ప్రసన్న చిత్తుడు.

खुश - वि० ఆనందముగానున్న; ఉల్లాసముగానున్న; మంచి.

खुश-किस्मत - वि० खुश-नसीब ; అదృష్టవంతుడు.

खुश-किस्मती - स्त्री० खुशनसीबी.

खुश-बू - स्त्री० సువాసన; సుగంధము.

खुश-बूदार - वि० సువాసనగల.

खुश-रंग -वि० మంచిరంగుగల; అందమైన రంగు గల.

खुश-वक्ती - स्त्री० प्रसन्नता ; సుఖము; సంతోషము.

खुश-हाल - वि० సంపన్నుడు; సుఖవంతుడు.

खुशामद - स्त्री० चापलूसी ; ముఖస్తుతి.

खुशामदी - वि० चापलूस ; ముఖస్తుతి చేయువాడు.

खुशी - स्त्री० ఆనందము; ప్రసన్నత; ఇష్టము.

खुशी-खुशी - क्रि०वि० ఉల్లాసముగా.

खुसर - खुसर - स्त्री० గుసగుసలు.

खूँखार ; खूँख्वार - वि० నెత్తురు త్రాగువాడు, హంతకుడు, క్రూరమైన.

खूँट - स्त्री० కొన, వైపు ; అడ్డు, स्त्री० చెవి గుబిలి.

खूँटा - पुं० పెద్ద మేకు, గుంజ, గూటము.

खूँटी - स्त्री० మేకు (చిన్న), గుంజ.

खून - पुं० రక్తము; ఖూనీ.

खूनी - वि० హంతకుడు.

खूब - वि० అందమైన; శ్రేష్ఠమైన.

खूबसूरत - वि० సుందరమైన; అందమైన ఆకారముగల.

खूबसूरती - स्त्री० సుందరమైన ఆకారము; సౌందర్యము; సుందర రూపము.

खूबी - स्त्री० మంచితనము; మేలు; విశేషత.

खूराक - स्त्री० दे० खुराक.

खूसट - पुं० గుడ్లగూబ; దుశ్శకునము. వృద్ధుడు, దౌర్భాగ్యమైన.

खेत - पुं० పొలము, పొలములోని పంట, యుద్ధక్షేత్రము.

खेतिहर - पुं० వ్యవసాయదారుడు, రైతు.

खेती - स्त्री० వ్యవసాయము, పంట.

खेतीबारी - स्त्री० వ్యవసాయము, సాగు.

खेद - पुं० క్లేశము, దుఃఖము, అలసట.

खेना - स०क्रि० పడవ నడుపుట.

खेमा - पुं० గుడారము.

खेल - पुं० ఆట, క్రీడ, సుళువు పని.

खेल-कूद - पुं० కుప్పిగంతులు, ఆట.

खेलना - अ०क्रि० ఆడుట, **जानपर या जी पर खेलना** - मु० ప్రాణమొడ్డుట, సాహసోపేతమైన కార్యము చేయుట.

खेलबाड - पुं० ఆట, తమాషా.

खेलाडी - वि०दे० खिलाडी.

खेवा - पुं० పడవ కూలి; పర్యాయము, పడవ, బరువు వేయబడిన పడవ, వంతు.

खेवाई - स्त्री० పడవ నడుపుట, పడవ కూలి.

खैर - पुं० కాచు, కుశల-క్షేమము.

खैर - अव्य० సరే, అస్తు! మంచిది.

खोखला - वि० బోలు, తొర్ర.

खोज - स्त्री० అన్వేషణ, వెతుకుట.

खोजा - पुं० हिजडा ; మహ్మదీయుల రాణి వాసములో కాపలా కాయు నపుంసక ప్రహరి.

खोट - स्त्री० దోషము, మంచి వస్తువునందు చెడు వస్తువును కలుపుట, కల్తీ.

खोटा - स्त्री० చెడుగల, చెడ్డ.

खोटाई - स्त्री० చెడ్డతనము, చెడు లక్షణము.

खोदना - स०क्रि० త్రవ్వుట; చెక్క మీద బహు విధముగా లతలు వగైరాలు చెక్కుట, పురిగొల్పుట; ఎగతాళి చేయుట.

खोना - स० क्रि० పోగొట్టుకొనుట, अ० क्रि० పోవుట.

खोपडी - स्त्री० పుర్ర, తల ; **खोपडी खा जाना** - मु० వ్యర్థ ప్రసంగములో విసిగించుట.

खोया - पुं० పాలకోవా.

खोरि ; खोरी - स्त्री० ఇరుకు సందు లేక గొంది; దోషము; చెడు.

खोल - पुं० గలీబు.

खोलना - स०क्रि० తెరచుట, విప్పుట; ప్రకటించుట, బహిర్గతము చేయుట.

खोली - स्त्री० గలీబు, దిండు గలీబు; సంచి.

खोवा - पुं० खोया ; పాలకోవ.

खोह - स्त्री० గుహ ; కొండలోయ.

खौफनाक - पुं० భయంకరమైన, భయానకమైన.

खौलना - अ०क्रि० उबलना ; మసులుట, మరుగుట, కాచుట, కాగి పొంగుట, ఆవేశపడుట.

ख्यात - वि० ప్రసిద్ధమగు.

ख्याल - पुं० ఆలోచన, స్మరణము, భావము, ధ్యానము, అంచనా.

ख्वाब - पुं० కల ; స్వప్నము.

ख्वाहिश - स्त्री० కోరిక; అభిలాష.

ग

गंगाजमनी - वि० మిశ్రమమైన; కలనేతగల.

गंगाल - पुं० గంగాళము.

गंज - पुं० బట్టతల; ధనాగారము; ధాన్యపు మార్కెట్టు; విపణి.

गंजा - पुं० చుండు వ్యాధి.

गंजी - स्त्री० బనియను; సమూహము.

गंदगी - स्त्री० మురికి.

गंदला - वि० మురికిగానున్న.

गंदा - वि० మురికిగానున్న; దుర్వాసనగల.

गंध - स्त्री० వాసన; సువాసన.

गंधक - पुं० గంధకము; పసుపు పచ్చని ఒక ఖనిజ పదార్థము.

गंधर्व - पुं० గంధర్వుడు, గాయకుడు.

गँवाना -स०क्रि०खोना ; పోగొట్టుకొనుట.

गँवार - वि० देहाती ; పల్లెటూరి బైతు.

गँवारू - वि० మోటుగా; గ్రామీణమైన; నాజూకులేని; అసభ్యమైన.

गँसीला - वि० మొనతేలిన; గ్రుచ్చుకొను.

गऊ - स्त्री० गाय ; ఆవు.

गगन - पुं० ఆకాశము.

गगरा - पुं० బిందె.

गगरी - स्त्री० చిన్న బిందె.

गच - पुं० గచ్చు చేసిన నేల.

गजब - पुं० आफत ; ఆపద; కోపము; అన్యాయము; అత్యాచారము; విచిత్రమగు విషయము.

गजबनाक - वि० బహుక్రుద్ధుడైన.

गट्ठा - पुं० పెద్ద మూట.

गठन - स्त्री० నిర్మాణము; రచన.

गठ बंध ; गठ बंधन - पुं० వివాహము; వివాహ సందర్భములో వధూవరుల కొంగులు కలిపి ముడివేయుట.

गठरी -स्त्री० మూట; పొట్లము; కూడబెట్టిన ధనము.

गठित - वि० నిర్మింపబడిన; కూర్చబడిన.

गठीला - वि० బలిష్ఠమగు; బిగిసియున్న; అనేక ముళ్ళుగల; మెలితిరిగిన.

गड - पुं० కందకము; గుంట; ప్రాకారము.

गडना - अ०क्रि० దిగబడుట; దూరుట; గ్రుచ్చుకొనుట; నొప్పిపుట్టుట; పూడ్చబడుట.

गडबड - पुं० గడబిడ; తారుమారు; గంద్రగోళము.

गडबडझला - पुं० गोलमाल ; అవ్యవస్థ; అక్రమము.

गडबिडी - स्त्री० दे० गडबड.

गडरिया - पुं० గొల్లజాతి మనిషి; గొర్రెలు పెంచువాడు.

गडाना - स० क्रि० గ్రుచ్చుట; పాతుట;

పొడుచుట.

गडेरिया - पुं० दे० गडरिया.

गडोना - स०क्रि० గ్రుచ్చుట; చొప్పించుట.

गडोलना - पुं० చిన్న పిల్లలను కూర్చుండ బెట్టి త్రిప్పెడి బండి.

गड्ड - पुं० गड्डी ; దొంతర; గొయ్యి.

गड्डा - पुं० ఎద్దు బండి; మోపు; తాళ్ళనిచ్చెన.

गड्ढा - पुं० గొయ్యి.

गढंत - वि० కల్పితము स्त्री० కలిపించిన మాట.

गढ - पुं० కోట; దుర్గము; కందకము.

गढना -स०क्रि० కల్పించి సృష్టించుట; నిర్మించుట; ఒట్టొట్టి మాటలను వ్యాపింప జేయుట; చితకబాదుట.

गढा - पुं० गड्ढा ; గొయ్యి.

गढिया - पुं० కల్పించు వాడు; నిర్మించు వాడు.

गण - पुं० సమూహము; శ్రేణి; శివుని సేవక సముదాయము.

गणना - स्त्री० లెక్క; గణన

गणनीय - वि० లెక్కింపదగిన; ప్రసిద్ధి గాంచిన.

गणपति - पुं० శివుడు; విఘ్నేశ్వరుడు.

गणराज्य - पुं० ప్రజాతంత్రరాజ్యము.

गणिका - स्त्री० వేశ్య.

गतंक - पुं० గతసంచిక वि० నికృష్టమైన.

गति - स्त्री० చలనము; నడక; స్థితి; దశ; గమనము.

गथ - पुं० మూలధనము.

गद - पुं० విషము; రోగము.

गदका - पुं० दे० गतका.

गदकारा - वि० మృదువైన; మెత్తని.

गदगद - वि० గద్గదము; డగ్గుత్తికపడినమాట.

गदर - पुं० విప్లవము; క్రాంతి; తిరుగుబాటు.

गदहा - पुं० दे० गधा.

गदा - स्त्री० గద.

गद्दा - पुं० పరుపు; మెత్త.

गद्दार - वि० ద్రోహి; విద్రోహి; తిరుగుబాటు దారుడు; విప్లవకారుడు; కృతఘ్నుడు.

गद्दी - स्त्री० పరుపు; అధికార పదవి; సింహాసనము; వంశపారంపర్యముగా లేక శిష్య పరంపరంగా లభించు అధికార పదవి.

गद्य - पुं० గద్యము; వచనము.

गधा - पुं० गदहा ; గాడిద.

गधापन - पुं० మూర్ఖత్వము; గాడిద లక్షణము.

गनीमत - स्त्री० దోపిడీ సొత్తు; ఊరికేవచ్చిన సొమ్ము; ఆస్తి; సంతోషించవలసిన విషయము.

गन्दगी - स्त्री० दे० गंदगी.

गन्ना - पुं० చెరుకు.

गप - स्त्री० బడాయి; పుకారు; కాలక్షేపపు కబుర్లు.

गप्पी ; गपबाज - वि० కోతలరాయుడు; గప్పాలు కొట్టువాడు.

गपशप - स्त्री० ఒట్టొట్టి మాటలు; పిచ్చాపాటి.

गम - पुं० చింత; దుఃఖము; మనస్తాపము.

गमक - स्त्री० సువాసన; మద్దెల ధ్వని; वि० సూచించునట్టి; బోధించునట్టి.

गमकना - अ०क्रि० గుబాళించుట; సువాసన వచ్చుట.

गमछा - पुं० అంగవస్త్రము.

गमन - पुं० ప్రయాణము; వెళ్ళుట; దారి; సంభోగము; వేశ్యాగమనము.

गमला - पुं० పూలకుండి; పూలతొట్టి.

गम्य - वि० చేరవలసినది; పొందదగినది; గమ్యము.

गरक - वि० दे० गर्क.

गरचे - अव्य० अगरचे ; అయినప్పటికి.

गरज - स्त्री० గర్జింపు; గర్జన.

गरज - स्त्री० ప్రయోజనము; ఆవశ్యకత; అవసరము; ఉద్దేశ్యము; अव्य० తుదకు; క్లుప్తముగా.

गरजना - अ०क्रि० గర్జించుట.

गरजमंद ; गरजी ; गरजू - वि० పనిపడిన వాడు; స్వార్థపరుడు; అక్కరకలవాడు; అవసరము గలవాడు.

गरदन - स्त्री० మెడ; గొంతు.

गरब - पुं० గర్వము; ఏనుగు మదము.

गरबीला-वि० गर्वीला ; గర్వపోతు; గర్విష్ఠి; అభిమాని.

गरम - वि० వేడిగల ; ప్రచండమైన; కోపిష్ఠి.

गरम कपडा - पुं० ఉన్నివస్త్రము.

गरम मिजाज - वि० మిక్కిలి కోపిష్ఠి.

गरमागरम - वि० వెచ్చవెచ్చని.

गरमाना - स०क्रि० వెచ్చపెట్టుట; వేడిచేయుట; కాచుట; **अ०क्रि०** వేడెక్కుట; ఉత్సాహపడుట; కోపపడుట.

गरमी - स्त्री० వేడి; ఉష్ణత; సెగ; ఆవేశము; ఉత్సాహము; గర్వము; గ్రీష్మము.

गरल - पुं० గరళము; పాము విషము.

गरिमा - स्त्री० మహత్త్వము; భారము; గొప్పదనము.

गरियार - वि० సోమరి; మొండి (పశువు)

गरिष्ठ - वि० మిక్కిలి భారమైన; సర్వ శ్రేష్ఠమైన.

गरी - स्त्री० కొబ్బరి.

गरीब - वि० దరిద్రుడు; దీనుడు; బీద.

गरीबाना - वि० దరిద్రులవలె; బీదలవలె.

गरीबी - स्त्री० దారిద్ర్యము; బీదరికము.

गरुड - पुं० గ్రద్ద; గరుత్మంతుడు.

गरू - वि० గొప్ప; బరువుగల.

गरूर - पुं० घमंड ; గర్వము.

गरोह - पुं० झुंड ; గుంపు; మంద.

गर्द - स्त्री० దుమ్ము; ధూళి.

गर्दन - स्त्री० दे० गरदन.

गर्ब - पुं० పశ్చిమ దిశ; సూర్యాస్తమయము.

गलत - वि० తప్పు; పొరపాటు; అశుద్ధమైన.

गलतनामा - पुं० తప్పొప్పుల పట్టిక; శుద్ధి పత్రము.

गलती - स्त्री० తప్పు; త్రుటి; అశుద్ధి.

गलना - अ०क्रि० కరుగుట; త్రుళ్ళుట.

गलफाँसी - स्त्री० మెడకువేయు ఉరి; కుటుంబ జంజాటము.

गलबाँही - स्त्री० కంఠాలింగనము.

गलबा - पुं० గలభా; గల్లంతు.

गला -पुं० गर्दन ; కంఠము; మెడ; గొంతు; కంఠస్వరము.

गला बैठना - पुं० గంతు బొంగురు పోవుట.

गलाना -स०क्रि०కరగించుట; కరగపెట్టుట; జీర్ణింపజేయుట.

गलीचा - पुं० తివాచి; రత్నకంబళము.

गलीज - वि० మురికియగు ; గలీజు ; पुं० మురికి; పెంట.

गलिया - पुं० ఇరుకుసందు.

गलौआ - पुं० కోతినోటిలోని సంచి.

गल्प - पुं० कहानी ; చిన్నకథ; బడాయి.

गल्ला - पुं० పశువుల మంద; గోల.

गल्ला - पुं० పంట; ధాన్యము; దుకాణములో దినసరి అమ్మకమువలన వచ్చు పైకము లేక రాబడి.

गवन - पुं० गमन ; గమనము; ప్రస్తావము.

गवाक्ष - पुं० झरोखा ; కిటికి.

गवाना - स०क्रि० పాడించుట.

गवाह - पुं० साक्षी ; సాక్షి.

गवाही - स्त्री० साक्ष्य ; సాక్ష్యము.

गवैया - पुं० गानेवाला ; గాయకుడు.

गश - पुं० మూర్ఛ.

गश्ती - वि० గస్తీ తిరుగువాడు.

गहन - वि० లోతైన; గంభీరమైన; దట్టమైన; కఠినమైన; पुं० లోతు; దట్టము.

गहना - पुं० ఆభరణము; తాకట్టు; **स०क्रि०** పట్టుకొనుట.

गहरा - वि० లోతైన; గంభీరమైన; చిక్కనైన.

गहराई - स्त्री० లోతు; గాంభీర్యము.

गहवारा - पुं० ఊయల; ఉయ్యాల.

गहवर - पुं० గుహ్యస్థానము; గుప్తస్థానము; గుహ; అంధకారమయమైన; ప్రదేశము. वि० దుర్గమమైన.

गाँजा - पुं० గంజాయి.

गाँठ-स्त्री० ముడి; మూట; ఈర్ష్య; ద్వేషము; కణుపు.
गाँठ गोभी - स्त्री० కోసుగడ్డ; క్యాబేజి.
गाँठना - स०क्रि० ముడివేయుట; కలుపుట; బిగించుట.
गाँधी- पुं० మహాత్మాగాంధీ గుజరాత్ ప్రాంతములో ఒకవైశ్య తెగ.
गाँव - पुं० గ్రామము.
गगार - पुं० కుండ; బిందె.
गाजा-बाजा - पुं० బాజాభజంత్రీలు; మేళము; మేళగాళ్ళ సమూహము.
गाडना - स०क्रि० పాతుట; పూడ్చిపెట్టుట; నాటుట.
गाडी - स्त्री० బండి.
गाडीवान - पुं० బండివాడు; బండి తోలు వాడు.
गाढा - वि० చిక్కనైన; దట్టమైన; మోటు అయిన. **गाढे में पडना** - मु० సంకట స్థితిలో చిక్కుకొనుట.
गात - पुं० శరీరము.
गात्र - पुं० गात ; శరీరము.
गान - पुं० పాట; గీతము.
गाना - स०क्रि० పాడుట; స్తోత్రించుట; पुं० పాట.
गाफिल - वि० స్పృహలేని; ఏమరిపాటున; జాగ్రత్తలేని.
गाभा - पुं० మొవ్వాకు; చిగురుటాకు; పచ్చి ధాన్యము.
गाभिन ; गाभिनी - वि० చూడి అయిన.
गाय - स्त्री० ఆవు; वि० అమాయకమైన; కల్ల కపట మెరుగని.
गायक - पुं० गवैया ; గాయకుడు.
गायब - वि० అదృశ్యమైన; అంతర్థానమైన.
गारा - पुं० అడుసు; గచ్చు.
ग़ारी - स्त्री० दे० गाली.
गार्दभ - पुं० గాడిద; గర్దభము; वि० గాడిదకు సంబంధించిన.
गाल - पुं० బుగ్గ; చెక్కిలి.
गालिब - वि० ప్రబలుడు; ప్రతాపుడు; విజితుడు; సంభావ్యము; ఒక ప్రసిద్ధ ఉర్దూకవి.
गालिबन - क्रि०वि० సంభవతః; చాలా వరకు.
गाली - स्त्री० తిట్టు; దూషణ; దుర్భాష.
गाव - स्त्री० ఆవు गाय.
गावदी - वि० बेवकूफ ; మూర్ఖుడు.
गिंजना - अ०क्रि० చెడిపోవువరకు నలప బడుట.
गिंडुरी - स्त्री० गेंडुरी ; చుట్టకుదురు.
गिटपिट - स्त्री० నిరర్థక శబ్దజాలము.

गिट्टी - स्त्री० గులకరాయి; కంకరరాయి.
गिनती - स्त्री० లెక్కింపు; గొప్పతనము; సంఖ్య.
गिनना - स०क्रि० లెక్కించుట.
गिरगिट - पुं० ఊసరవెల్లి.
गिरजा - पुं० క్రైస్తవుల గుడి లేక చర్చి.
गिरना - अ०क्रि० పడుట; రాలుట.
गिरफ्तार - वि० పట్టుబడిన.
गिरफ्तारी - स्त्री० पकड ; పట్టుబడుట.
गिरि - पुं० పర్వతము; కొండ; स्त्री० కొండ ఎలుక; చిట్టెలుక; ఆడుఎలుక.
गिरिजा - स्त्री० పార్వతి; గంగ.
गिरवी - स्त्री०తాకట్టు; కుదువపెట్టిన వస్తువు.
गिरह - स्त्री०ముడి; మూట; చిక్కు; రెండు కణుపులు కలియుచోటు; గనుపు; జేబు; గజము (కొలత) లో 16వ భాగము.
गिरी - स्त्री० విత్తులోని పప్పు; గుజ్జు.
गिरोह - पुं० झुंड ; గుంపు; సమూహము; మంద.
गिल - स्त्री० गारा ; అడుసు; బంక మట్టి.
गिलहरी - स्त्री० ఉడుత.
गिला - पुं० దెప్పిపొడువు; చాడి; ఫిర్యాదు; నింద.
गिलाफ - पुं० గలీబు (దిండు లేక పరుపు) పెద్దగుడ్డవర.
गिलाबा - पुं० गारा ; అడుసు (సిమెంటు లేక మట్టి)
गिलास - पुं० లోటా; గ్లాసు.
गीत - पुं०; **गीति** - स्त्री० గీతము; గీతిక; పొగడ్త; యశోగీతము.
गीदड - पुं० నక్క; वि० పిరికిపంద.
गीला - वि० తడసిన; నెమ్ముగల.
गीलापन - पुं० నెమ్ము; ఆర్ద్రత; తడి.
गुंगी-स्त्री०రెండు తలల పాము; वि०మూగది.
गुंची - स्त्री० ; **गुंजा** - स्त्री० గురిగింజ; గురిగింజ పొద.
गुंजन - पुं० కలవరము; ఝుంకారము; అస్పష్టగానము.
गुंजाइश - स्त्री० అవకాశము; వీలు.
गुंजायमान - वि० ఝుంకారము చేయు చున్న; రొదచేయుచున్న.
गुंजार - पुं० తుమ్మెదల ఝుంకారము; రొద.
गुंडा - वि० ధూర్తుడు; రౌడీ.
गुबा - पुं० బొప్పి; కణితి.
गुग्गुल - पुं०గుగ్గిలము.
गुच्छ ; गुच्छा - पुं० గుత్తి.
गुच्छेदार - वि० గుత్తిగనుండు.
गुजर - पुं० నిర్వాకము; కాలక్షేపము; జరుగుబాటు; ప్రదేశము.
गुजारना - स०क्रि० గడుపుట.

गुजारा - पुं० జరుగుబాటు; కాలక్షేపము; ఉదర పోషణకై ఇవ్వబడు బత్తెము.

गुटकना - स०क्रि० గుటుక్కుని మింగి వేయుట; वि० పావురము కూయుట; పావురమువలె కూయుట.

गुठली - स्त्री० గింజ; టెంక.

गुडगुडी - स्त्री० ఒక విధమగు హుక్కా.

गुडिया - स्त्री० గుడ్డ బొమ్మ.

गुड्डा - पुं० పెద్దమగ ఆట బొమ్మ.

गुड्डी - स्त्री० గాలిపటము; చిన్న హుక్కా.

गुण - पुं० గుణము; దారము; నూలు; అల్లెత్రాడు లేక అల్లు దారము.

गत्थी - स्त्री० చిక్కు; గుత్తి.

गुदगुदी - स्त्री० చక్కిలిగింత; ఉల్లాసము, ఉత్సుకత.

गुदडी - स्त्री० చింపిరి గుడ్డల బొంత.

गुदडी–बाजार - पुं० పలురకముల చింపిరి గుడ్డలు, విరిగిన వస్తువులు అమ్ముచోటు.

गुनगुना - वि० గోరువెచ్చని.

गुनगुनाना - अ०क्रि० గొణుగుట, అస్పష్ట స్వరమున పాడుట.

गुनना - स०क्रि० లెక్కించుట, ఆలోచించుట; పొగడుట.

गुनहगार - वि०दे० गुनाहकार.

गुना - पुं० రెట్టింపు చేయు ఒక ప్రయత్నము. जैसे सातगुना ; आठगुना.

गुनाह - पुं० అపరాధము; దోషము; పాపము.

गुनाहकार - वि० పాపి; అపరాధి; దోషి.

गुपचुप - स्त्री० పిల్లల ఒక ఆట. क्रि.वि. రహస్యముగా.

गुप्तचर-पुं०जासूस; గుప్తచరుడు; గూఢచారి.

गुफा - स्त्री० గుహ.

गुफ्त - स्त्री० మాట; కథనము.

गुफ्तगू - स्त्री० సంభాషణ; వార్తాలాపము.

गुबरैला - पुं० పేడపురుగు.

गुबार - पुं० దుమ్ము ; ధూళి ; వైరము ; మనస్సున దాగి ఉన్న కోపము.

गुमान - पुं० గర్వము, అభిమానము, చెడ్డ తలంపు.

गुमानी - वि० అహంభావి ; గర్విష్ఠి.

गुम्मट - पुं० గుమ్మటము.

गुरिया - स्त्री० పూస.

गुरु - पुं० గురువు, బృహస్పతి; वि० బరువైన; గొప్ప.

गुरुआइन - स्त्री० గురువు గారి భార్య; ఉపాధ్యాయని.

गुरुभाई - पुं० సహాధ్యాయుడు.

गुरुमुखी - स्त्री० పంజాబీ భాష లిపి.

गुरु - पुं० ధూర్తుడు. **गुरु-घंटाल** - पुं० మహాచతురుడు; ధూర్తాగ్రేసరుడు.

गुर्राना - अ॰क्रि॰ గుర్రుమని కోపముతో ఉరుముట.

गुल - पुं॰ గులాబి పువ్వు; నవ్వునపుడు బుగ్గల యందు పడు గుంట, దీపపు కొడి; నిప్పు కణిక; కణిత; అల్లరి.

गुल करना - मु॰ దీపము ఆర్పుట.

गुलजार - पुं॰ పూతోట ; वि॰ కన్నుల పండుగగా ఉండు.

गुलदस्ता - पुं॰ పూలగుత్తి ; పుష్ప గుచ్ఛము.

गुलदान - पुं॰ పూలు ఉండు పాత్ర; పూల పాత్ర ; Flower-vase.

गुलबदन - वि॰ పువ్వు వంటి మృదువైన సొగసైన శరీరము గల; బహుసుందరమైన.

गुलबर्ग - पुं॰ గులాబి రేకు లేక ఆకు; పూరేకు.

गुलाब - पुं॰ గులాబి.

गुलाबजल - पुं॰ పన్నీరు.

गुलाम - पुं॰ బానిస; దాసుడు; నౌకరు.

गुलामी - स्त्री॰ బానిసత్వము; దాసత్వము.

गुलाल - पुं॰ अबीर ; ఎర్రని బుక్కాపొడి.

गुल्ला - पुं॰ గలాభా; మట్టిగోని; ఒక విధమగు మిఠాయి.

गुल्ली - स्त्री॰ గోటీ బిళ్ళ; బిళ్ళంగోడు; తేనెపట్టు, కణితి, టెంక.

गुल्ली-डंडा - पुं॰ గోడుంబిళ్ళ ఆట.

गुसल - पुं॰ స్నానము.

गुसलखाना - पुं॰ స్నానాల గది.

गुसाँई - पुं॰ गोसाई ; గోస్వామి; జితేంద్రియుడు; సాధువు.

गुस्ताख - वि॰ ढीठ ; ఎదురు జవాబులేని, అదుపు లేని ; అవిధేయుడు ; పొగరు బోతు ; వదరు బోతు.

गुस्ताखी - स्त्री॰ ढिठाई ; అవిధేయత; అమర్యాద; పొగరుబోతుతనము.

गुस्सा - पुं॰ క్రోధము ; కోపము.

गुस्सावर - वि॰ కోపిష్ఠి.

गुस्सैल - वि॰ ముక్కోపి; చిర్రు బుర్రుమను స్వభావము గల.

गुहा - स्त्री॰ गुहा ; గుహ.

गुहार - स्त्री॰ गुहाई ;సహాయార్థము వేయు గావుకేక.

गूँगा - वि॰ मूक ; మూగ; మాట్లాడలేని.

गूँच - स्त्री॰ గురింద గింజ.

गूँज - स्त्री॰ ప్రతిధ్వని; తుమ్మెదల ఝుంకార ధ్వని.

गूँजना - अ॰ क्रि॰ ప్రతిధ్వనించుట.

गूनी - स्त्री॰ गोनी ; నార సంచి; గోనె సంచి.

गूलर - पुं॰ మేడి (చెట్టు లేక పండు)

गृध्र - पुं॰ రాబందు; గ్రద్ద.

गृह - पुं॰ గృహము.

गृह मंत्री - पुं० దేశీయాంగమంత్రి.
गृहस्थ - पुं० గృహస్థుడు; కుటుంబీకుడు; ఇంటి యజమాని.
गृहस्थी - स्त्री० గృహస్థ ధర్మము; సంసారము; ఇంటిసామాను.
गृहणी-स्त्री०భార్య; యజమానురాలు.
गेंद - स्त्री० బంతి; చెండు.
गेंदा - पुं० బంతి పువ్వు లేక మొక్క.
गेय - वि० గేయము; పొగడదగిన.
गेरुआ - वि० కాషాయరంగుగల.
गेह - पुं० గృహము; ఇల్లు.
गेहनी ; गेहिनी - स्त्री० గృహిణి; గృహ స్వామిని.
गेही - पुं० గృహస్థుడు.
गेहुआ - वि० **बादामी** ; గోధుమ వన్నెగల.
गेहूँ - पुं० గోధుములు.
गैंडा - पुं० ఖడ్గమృగము.
गैया - स्त्री० ఆవు.
गैर - वि० ఇతరుడు; పరాయివాడు; విరుద్ధ అర్థమునిచ్చు లేక నిషేధ వాచక శబ్దము.
गैर-हाजिर - वि० హాజరుకాని.
गैशतदार ; गैशतमंद - वि० సిగ్గుగల; అభి మానము గల.
गैरिक - पुं० కాషాయరంగు మట్టి; ఒక ఖనిజ పదార్థము; బంగారము.
गैल - स्त्री० దారి; మార్గము.
गोंठ - स्त्री० ధోవతి కుచ్చిళ్ళు.
गोंडा - पुं० పశువుల దొడ్డి.
गोंद - पुं० జిగురు; బంక.
गो - स्त्री० ఆవు; ఇంద్రియములు.
गोचर - पुं० పచ్చికబీడు; वि० గోచరము కంటికి కనిపించు ; ఇంద్రియానుభూతి కలుగు.
गोता - पुं० **डुबकी** ; మునుక; మునుగు.
गोता खाना - मु० మునుగుట; మోసపోవుట.
गोताखोर - वि० మునకవేయువాడు; మునుగు వాడు.
गोतिया - पुं० గోత్రజుడు; సగోత్రీకుడు.
गोतीत - वि० అగోచరమైన; జ్ఞానేంద్రియ ములకు గోచరించని.
गोदना - पुं० పచ్చ; स०क्रि० పొడుచుట; పచ్చ పొడుచుట; మనస్సుకినాటుకొను పరి హాసము చేయుట.
गोदाम - पुं० నిల్వకొట్టు
गोदी - स्त्री० **गोद** ; ఒడి.
गोन - स्त्री० గోనె సంచి; బస్తాసంచి; పడవ త్రాడు.
गोनी - स्त्री० సంచి; గోనెసంచి.
गोपन - पुं० గుప్తముగా నుంచుట; సాకుట.

गोपनीय - वि० దాచదగిన; కాపాడదగిన.
गोबर - पुं० పేడ; ఆవుపేడ.
गोबर गणेश-पुं० మహామూర్ఖుడు; అనాకారి.
गोबरैला - पुं० दे० गुबरैला.
गोबी ; गोभी - स्त्री० క్యాబేజి.
गोरस - पुं० ఆవుపాలు; పెరుగు; మజ్జిగ; నెయ్యి మొదలైనవి.
गोरा-वि० తెలుపువన్నెగల ; యూరోపియను.
गोराई - स्त्री० గౌరవర్ణము; తెలుపు; సౌందర్యము.
गोरी - स्त्री० అందమైన వన్నెగల పడచు; సుందరి.
गोल -वि० గుండ్రని; पुं० వృత్తము; గోళము.
गोल - पुं० సమూహము; గుంపు; మంద.
गोलमटोल - पुं० అస్పష్టమైన; నిరర్థకమైన.
गोलमाल - पुं० गडबड ; తారుమారు.
गोला - पुं० గుండ్రపు ముద్ద; ఫిరంగి గుండు; అడవి పావురము; దూలము; గుండ్రని పదార్థము.
गोली - स्त्री० గోలి; తుపాకీ గుండు; మందు మాత్ర.
गोलोक - पुं० స్వర్గము; గోలోకము; వైకుంఠము; ప్రజమండలి.
गोश - पुं० कान ; చెవి.
गोश माली - मु० कान उमेठना ; చెవి మెలివేయుట.
गोश्त - पुं० మాంసము.
गोसाई ; गोस्वामी - पुं० ఇంద్రియ నిగ్రహుడు; జితేంద్రియుడు; సాధువు; భగవంతుడు; గోస్వామి.
गौं - स्त्री० ప్రయోజనము; స్వార్థము; అదను.
गौ - स्त्री० गैया ; ఆవు.
गौण - वि० అప్రధానమైన; గుణసంబంధమైన.
गौद - पुं० గెల; గుత్తి.
गौना - पुं० ద్విరాగమనము; వివాహానంతరము వరుడు వధువును తనతో కూడ తన ఇంటికి తీసుకు వెళ్ళు ఆచారము.
गौर - पुं० చింతనము; ధ్యానము; తదేక ధ్యానము.
गौरैया - स्त्री० गौरिया ; పిచ్చుక.
गौहर - पुं० मोती ; ముత్యము; తెలివి; రత్నము.
ग्रंथ साहब - पुं० శిక్కులమత గ్రంథము.
ग्रसना - स० क्रि० మ్రింగుట; పట్టుకొనుట.
ग्रसित - वि० మ్రింగబడిన; గ్రహించబడిన; పట్టుకొనబడిన; పీడింపబడిన.
ग्रामीण ; ग्राम्य - वि० గ్రామ సంబంధమైన.
ग्रास - पुं० కబళము; ముద్ద; గ్రాసము; గడ్డి.
ग्राहक - पुं० చందాదారుడు; కొనువాడు.
ग्वाल ; ग्वाला - पुं० గొల్ల మనిషి; గోపాలుడు.

ग्वालिन - स्त्री० గోపిక; గొల్ల స్త్రీ.

घ

घंटा - पुं० గంట; గంట కాలము.

घंटा घर - पुं० గడియారపు స్తంభము.

घट - पुं० కుండ; ఘటము; శరీరము.

घटना - अ०क्रि० అగుట; జరుగుట; తగ్గుట; स्त्री० ఘటన; ఘట్టము; ఘటించినది.

घटा - स्त्री० మేఘము ; మేఘమాల ; సమూహము.

घटाना - स०क्रि० తగ్గించుట.

धटाव - पुं० తగ్గుదల.

घटिया - वि० హీనమైన; తక్కువయిన; తుచ్ఛమైన.

घडियाल - पुं० మొసలి; పూజా సమయ మున మ్రోగించు గంట.

घडी - स्त्री० గడియారము; గడియ కాలము; అదను సమయము.

घडीभर - क्रि०वि० గడియకాలము; క్షణ కాలము.

घडीसाज - पुं० గడియారములు బాగు చేయువాడు.

घना - वि० దట్టమైన.

घनिष्ठ - वि० సన్నిహితమైన; అంతరంగి కరమైన; గాఢమైన.

घपला - पुं० గడబిడ ; గందరగోళము.

घबडाना ; घबराना - अ०क्रि० కలత చెందుట; గల్లంతు పడుట; విసుగు చెందుట.

घबराहट - स्त्री० వ్యాకులత.

घमंड - पुं० గర్వము; అహంకారము.

घमंडी - वि० గర్విష్ఠి; అహంకారి.

घमर - पुं० నగారా లేక పెద్ద డోలు మోత.

घमरौल - स्त्री० గడబిడ; కోలాహలము; గల్లంతు.

घमासान - वि० భయంకరమైన; पुं० భయం కర యుద్ధము; దొమ్మి.

घर - पुं० ఇల్లు; నివాస స్థానము; జన్మస్థానము.

घरनी - स्त्री० గృహిణి; ఇల్లాలు.

घर फोडी ; घर फोरी - स्त्री० ఇంటిలో కయ్యము పెట్టు స్త్రీ.

घरबार - पुं० ఇల్లు వాకిలి; కుటుంబము; పిల్లజెల్లలు.

घरबारी ; घरबारू - पुं० గృహస్థుడు; పిల్లలు గలవాడు.

घरवाला - पुं० ఇంటి యజమాని; భర్త.

घरवाली - स्त्री० భార్య; ఇంటి యజ మానురాలు.

घराना - पुं० खानदान ; వంశము; ప్రఖ్యాత మైన వంశము ; కులము.

घरौंदा - पुं० బొమ్మరిల్లు.

घलुआ - पुं० కొసరు.

घाट - पुं० ఘట్టము; రేవు; కొండలోయ స్त्री० చెడుపని; కపటము वि० తరిగిన; తక్కువ.

घाटा - पुं० నష్టము.

घाटी - स्त्री० కొండకనుమ; కొండలోయ.

घाती - पुं० విశ్వాస ఘాతకుడు.

घायल - वि० దెబ్బతిన్న లేక దెబ్బ తగిలిన; గాయపడిన.

घालक-पुं०చంపువాడు; నాశము చేయువాడు.

घाव - पुं० గాయము; **घाव पर नमक छिडकना** - मु० పుండు మీద కారం చల్లుట.

घास - स्त्री० గడ్డి; పచ్చిగడ్డి; మేత.

घास-पात-पुं०ఆకు అలము;చెత్తచెదారము.

घास-फूस-पुं० కలుపు మొక్కలు; అక్కరకు రాని వస్తువు.

घासलेट-पुं०**मिट्टी का तेल** ; కిరసనాయిలు.

घासलेटी - वि०पुं० నికృష్టమైన; మురికిగా నున్న; పనికిమాలిన.

घिग्घी - स्त्री० **हिचकी** ; ఏడుపునందు వచ్చు ఎక్కిలి.

घिघियाना-अ०क्रि०దేవిరించుట; ప్రాధేయ పడుట.

घिचपिच ; घिचर पिचर - स्त्री० క్రిక్కిరిసి ఉండుట; గొలుసు కట్టు వ్రాత; ఇరుకు वि० క్రిక్కిరిసి ఉన్న; ఇరుకుగానున్న; అస్పష్టముగానున్న.

घिनाना - अ०क्रि० అసహ్యపడుట; ద్వేషించుట.

घिराव - पुं० చుట్టుముట్టడి.

घिसना - स०क्रि० రుద్దుట; అరగదీయుట; अ०क्रि० అరిగిపోవుట.

घिसाई - स्त्री० అరుగుడు; ఒరిపిడి; ఒరిపిడి పట్టినందుకు కూలి.

घुँइयाँ - स्त्री० **आरवी** ; చామదుంప.

घुँघची - स्त्री० గురివిందగింజ లేక తీగ.

घुँघरू - पुं० అందియ; కాలికి కట్టు మువ్వ.

घुंडी - स्त्री० గుడ్డగుండీ; గుండ్రనిముడి.

घुटकना - स०क्रि० గుటగుట త్రాగుట; మింగుట.

घुटना - पुं० మోకాలు; अ०क्रि० ఊపిరి సలపకపోవుట; మైత్రి కలుగుట.

घुटाना - स०क्रि० (గొంతు) నొక్కించుట.

घुट्टी - स्त्री० ఉగ్గు; గుటక.

घुडकना - स०क्रि०కసరుట; అదిలించుట; బెదిరించుట.

घुडकी - स्त्री० బెదిరింపు; అదిలింపు.

घुड दौड - स्त्री० గుఱ్ఱపు పరుగు.

घुडसवार - पुं० గుఱ్ఱముపై నెక్కినవాడు; గుఱ్ఱపు స్వారి చేయువాడు.

घुनना - अ०क्रि० పురుగుతొలిచిన కారణముగా బోలగుట.

घुमक्कड - वि० తిరుగుబోతు; అతిగా తిరుగువాడు.

घुमडना - अ०क्रि० వర్షపు మబ్బు క్రమ్ముకొనుట.

घुमाना - स०क्रि० నలువైపుల త్రిప్పుట.

घुमाव - पुं० తిరుగుడు; మలుపు; చుట్టు.

घुमाव-फिराव - पुं० డొంక తిరుగుడు; పేచీమాట.

घुलना - अ०क्रि० కలిసి మెలిసి పోవుట; లీనమైపోవుట; ద్రవపదార్థములో కలసిపోవుట.

घुलाना - स०क्रि० కరిగించుట; మేళవించుట; మెత్తపరచుట.

घुसना - अ०क्रि० దూరుట; ప్రవేశించుట; చొచ్చుట.

घुसाना - स०क्रि० చొచ్చుట; దూర్చుట; ప్రవేశింపజేయుట; గ్రుచ్చుట.

घुसेडना - स०क्रि० द० घुसाना.

घूँघट - पुं० ముసుగు; **घूँघट काढना** - **स०क्रि०** ముసుగు వేసుకొనుట.

घूँघर - पुं० మెలి తిరిగిన; వెంట్రుకలు; ఉంగరాల జుట్టు.

घूँट - पुं० గుక్క; గుక్కెడు; గుటక.

घूँटना - स०क्रि० గుక్క వేయుట; త్రాగుట.

घूँसा - पुं० గ్రుద్దు.

घूँसेबाजी - स्त्री० ముష్టియుద్ధము; గుద్దులాట.

घूघू - पुं० గుడ్లగూబ (పక్షి)

घूम - स्त्री० తిరుగుడు.

घूमघुमाव - वि० दे० घूमघुमारा.

घूमना-अ०क्रि० తిరుగుట; చుట్టు తిరుగుట; పచారు చేయుట.

घूरना - अ०क्रि० గుడ్లురిమి చూచుట; కోపముగా చూచుట; గుడ్లురుముట.

घूस - स्त्री० లంచము; పందికొక్కు.

घूसखोर - वि० లంచగొండి.

घृणित ; घृणास्पद - वि० రోతైన; అసహ్యకరమైన; ఘృణాస్పదమైన.

घृणी-वि० అసహ్యించుకొనువాడు; ఏవగించుకొనువాడు.

घेरना - स०क्रि० చుట్టుముట్టుట; ఆవరించుట; ఆక్రమించుట.

घेरा -पुं० ఆవరణము; ప్రహారీ; చుట్టుకొలత.

घोंघा - पुं० నత్తగుల్ల; గోధుమగింజపై పొట్టు; నిస్సారమైన మూర్ఖతగల.

घोंघाबसंत - वि० మహామూర్ఖుడు; పరమమూర్ఖుడు.

घोंटना - स०क्रि० గడగడ త్రాగుట; జీర్ణించు

కొనుట; మ్రింగుట గొంతు నులుపుట; వల్లవేయుట.

घोंसला - पुं० పక్షిగూడు.

घोडा - पुं० గుఱ్ఱము.

घोडी - स्त्री० ఆడగుఱ్ఱము.

घोल ; घोला - पुं० పూర్తిగా కలిసి మెదిపిన పేయము; నీళ్ళు కలియని మజ్జిగ.

घोषणा-स्त्री० मुनादी ; చాటింపు; ప్రకటన.

घौद - पुं० పళ్ళగెల (అరటి మొ॥) లేకగుత్తి.

घ्राण - स्त्री० ముక్కు; వాసన; వాసన చూచు శక్తి.

घ्राणेंद्रिय - स्त्री० नाक ; ముక్కు.

च

चंगा - वि० స్వస్థతగల; ఆరోగ్యము గల.

चंगुल - पुं० పంజా; పట్టు; వశము; పక్షుల గోరు ; అరి.

चंट - वि० ధూర్తుడు; పాషండుడు; జిత్తుల మారి.

चंडाल - पुं० ఛండాలుడు; తుచ్ఛుడు; అంట రానివాడు.

चंडूबाज - पुं० త్రాగుబోతు.

चंद-पुं०కొంత, కొన్ని;కొందరు ; చంద్రుడు; 'చందబరదాయి' అనబడు ఒకహిందీకవి.

चंदन - पुं० మంచి గంధము.

चंदा - पुं० చంద్రుడు; చందా.

चंद्रिका - स्त्री० వెన్నెల; నెమలి పురికన్ను.

चंपक - पुं० चंपा ; సంపెంగ.

चंपत - वि० गायब ; అదృశ్యమైన; అంతర్ధానమైన.

चकचूरना - स०क्रि० చూర్ణము చేయుట; పొడిచేయుట.

चकनाचूर - वि० బాగుగ పొడియైన; ఎక్కువగా అలసిపోయిన.

चकरी - स्त्री० ప్రదక్షణ.

चकबंदी - स्त्री० భూమిని అనేక భాగము లుగా విభజించుట.

चकमक - पुं० చకుముకి రాయి.

चकमा - पुं० మోసము; టక్కు.

चकराना - अ०क्रि० దిగ్భ్రమ జెందుట; తల తిరుగుట; ఆశ్చర్యము నొందుట.

चकली - स्त्री० గంధపుసాన; నూతి గిలక.

चकवा - पुं० చక్రవాకము.

चकाचौध - स्त्री० కళ్ళుమిరుమిట్లు గొల్పుట; ఆశ్చర్యము నొందుట.

चकित - वि० చకితమగు; ఆశ్చర్యము నొందిన.

चकिताई - स्त्री० ఆశ్చర్యము; విస్మయము.

चकोर - पुं० చకోరపక్షి.

चक्का - पुं० చక్రము; కుమ్మరి సారె; గడ్డ; రాతి ముక్క.

चक्की - स्त्री० తిరుగలి.
चखना - स०क्रि० రుచి చూచుట.
चखाना - स०क्रि० రుచి చూపుట.
चचींडा - पुं० పొట్లకాయ.
चचेरा - वि० అన్నదమ్ముల ; **चचेरे भाई;** అన్నదమ్ముల పిల్లలు.
चट - क्रि०वि० झट ; వెంటనే; తక్షణమే.
चटक - स्त्री० తళుకు బెళుకు; మొగ్గలు విచ్చు చప్పుడు; पुं० పిచ్చుక.
चटकना - स्त्री० చటుక్కున విరుగుట; పగులుట; కోపించుట; మెటికలు విరుచుట; చటమని మొగ్గలు వికసించుట पुं० చెంప దెబ్బ.
चटकनी - स्त्री० తలుపు గొళ్ళెము.
चटकारा - वि० రుచిగల; చంచలమైన; తీక్షణమైన; లొట్టలు వేయు (తుదకు)
चटकीला - वि० भडकीला ; తళుకు తళుకుమను ; రుచిగల.
चटनी - स्त्री० పచ్చడి.
चटपट - क्रि० वि० झटपट ; వెంటనే; తక్షణమే.
चटपटा - वि० రుచిగల; కారము; పులుపు రుచిగల.
चटसे-क्रि०वि०झट से ; వెంటనే; తక్షణమే.
चटाई - स्त्री० చాప.
चट्ट - पुं० చాటుకారిత; ముఖస్తుతి.
चट्टान - पुं० పెద్ద రాతి బండ.
चट्टी - स्त्री० కొయ్య చెప్పులు; మడమమీద లేని చెప్పులు ; పాదుకలు.
चडी - स्त्री० తన్ను; ఎగిరి తన్నుట.
चड्डी - स्त्री० పొట్టిలాగు; చడ్డీ.
चढना -अ०क्रि० ఎక్కుట; వృద్ధినొందుట.
चढाई - स्त्री० ఆక్రమణ; దాడి; ఎక్కుడు; దేవునకిచ్చు కానుక లేక మొక్కు తీర్చుకొనుట.
चढाना - स० क्रि० ఎక్కించుట; ఎక్కిపెట్టుట; (బాణము) దేవునికి అర్పించుట; పూయుట; తాగుట.
चतुर - वि० చతుర్వము గల; జిత్తులమారి; బుద్ధి కుశలుడు.
चतुराई - स्त्री० चालाकी ; బుద్ధిగతనేర్పు; చాతుర్యము.
चद्दर - स्त्री० దుప్పటి.
चनक - पुं० चना ; శనగలు.
चपत - स्त्री० चाँटा చెంపదెబ్బ.
चपरासी - पुं० బిళ్ళబంట్రోతు.
चपल - वि० చంచలమైన; చపలమైన; తొందరగల.
चपलता- स्त्री० చాంచల్యము, అస్థిరత.
चपाती - स्त्री० ఒక విధమగు గోధుమ రొట్టె.

चप्पल - पुं० చెప్పులు.
चप्पा - पुं० కొద్దిచోటు; జానెడు చోటు; బెత్తెడుచోటు.
चबाई - पुं० **चवाई ; चुगलखोर** ; చాడీలు చెప్పుడు; చెడు ప్రచారము చేయువాడు.
चबाना - स०क्रि० నములుట.
चबूतरा - पुं० అరుగు; వేదిక.
चबेना - पुं० నములుడు పదార్థము; నమిలి తిను పదార్థము ; శనగలు; గుగ్గిలు మొ॥
चबेनी - स्त्री० అల్పాహారపు పదార్థములు.
चभोरना - स०क्रि० ముంచుట (నీటిలో) తడుపుట; ముంచి తేల్చుట.
चमक - स्त्री० తళుకు; మెరుపు; కాంతి.
चमक-दमक - स्त्री० తళుకు బెళుకు; వెలుతురు ; **तडक-भडक.**
चमकदार - वि० తళుకు బెళుకుగల.
चमकना - अ०क्रि० తళుక్కుమనుట; మెరయుట.
चमगादड ; चमगीदड - पुं० గబ్బిలము.
चमचमाना - स०क्रि० మెరపించుట; अ०क्रि० దీప్తి మంతమగుట.
चमचा ; चम्मच - पुं० చంచా.
चमडा - पुं० చర్మము; తోలు; తొక్క.
चमडी - स्त्री० తోలు; తొక్క; చర్మము.
चमन - पुं - పూతోట; ఉద్యానవనము.
चमाचम - वि० దగదగా మెరయు; దేదీప్యమానమైన.
चमेलिया - वि० మల్లెమాదిరి.
चमेली - स्त्री० మల్లె.
चरखा - पुं० రాట్నము; నూతి గిలక.
चरखी - स्त्री० ప్రత్తిరాట్నము; బావిగిలక; కుమ్మరి సారె; చక్రము.
चरण - पुं० పాదము; పద్యపాదము లేక చరణము.
चरना - स०क्रि० పశువులు మేయుట.
चरनी - स्त्री० పశువుల మేత బీడు.
चरबी - स्त्री० క్రొవ్వు.
चरबाहा - पुं० పశువుల కాపరి; పశువులను పచ్చికబయళ్ళలో మేపువాడు.
चराना - स०क्रि० మేపుట; పశువులను మేపుట; మాటల్లో దారి తప్పించుట; మోసగించుట.
चरावर - स्त्री० నిరర్థక ప్రసంగము; వట్టి వాగుడు.
चरिंद ; चरिंदा - पुं० మేతమేయు పశువు.
चरित्रवान - वि० సచ్చరిత్రుడు; మంచి స్వభావము గల.
चर्खा - पु०दे० **चरखा.**
चर्चन - पुं० గంధపు పూత.
चर्चा - स्त्री० వాదవివాదము; సంభాషణము;

చర్చ; లేపనము.

चर्चित - वि० ప్రాయబడిన; చర్చింపబడిన.

चलता - वि० వాడుకలో నున్న; ప్రచారములో నున్న.

चलना - अ०क्रि० నడచుట; వెళ్ళుట; సాగుట; జరుగుట.

चलाना - स०क्रि० నడిపించుట; కలియబెట్టుట; వాడుకలో పెట్టుట; తోలుట.

चलायमान - वि० నడుచునట్టి; చంచలమైన.

चवाव - पुं० ప్రవాదము; పుకారు; అప్రతిష్ఠ; అపకీర్తి.

चश्मा - पुं० కళ్ళజోడు; జలస్రోతము.

चसका - पुं० వ్యసనము; కుతి.

चहकना - अ०क्रि० పక్షులు కూయుట; పిట్టలు అరచుట.

चहचहा - पुं० పక్షుల కూత; నవ్వులాట; పకపకలు.

चहल कदमी - स्त्री० పచారు; షికారు.

चहल-पहल - स्त्री० ఆనంద కోలాహలము.

चहार - वि० నాలుగు; 4 సంఖ్య.

चहारदीवारी - स्त्री० ప్రాకారము; ప్రహరీ గోడ.

चाँटा - पुं० చెంపకాయ; చీమ.

चाँद - पुं० చంద్రుడు.

चाँदना - पुं० వెలుతురు; వెన్నెల.

चाँदनी - स्त्री० వెన్నెల.

चाँदी - स्त्री० వెండి.

चाक - पुं० చక్రము; కుమ్మరి సారె; గిల్లక; సీమసున్నము. वि० తెగిన; పగిలిన.

चाकर - पुं० नौकर ; సేవకుడు.

चाकरी - स्त्री० नौकरी ; సేవ.

चाकू - पुं० చాకు; కత్తి.

चाचा - पुं० తండ్రి సోదరుడు.

चाची - स्त्री० తండ్రి సోదరుని భార్య.

चाटना - स०क्रि० నాకుట.

चाटुकार - वि० चापलूस ; ముఖస్తుతి చేయువాడు.

चाटुकारी - स्त्री० चापलूसी ; ముఖస్తుతి.

चातक - पुं० చాతకపక్షి.

चातुरी - स्त्री० చాతుర్యము.

चादर - स्त्री० దుప్పటి; ఉత్తరీయము.

चाप - पुं० ధనస్సు; చాపము.

चापट - स्त्री० తవుడు; చిట్టు; ఊక.

चापलूस - स्त्री० खुशामदी ; ముఖస్తుతి చేయువాడు.

चापलूसी - स्त्री० खुशामद ; ముఖస్తుతి.

चाबी - स्त्री० कुंजी ; తాళపుచెవి.

चाबुक - पुं० कोडा ; కొరడా; ఉత్తేజపరచు ఉక్తి

चाभी - स्त्री० दे० चाबी.

चाम - पुं० चमडा ; చర్మము; తోలు.

चाय - स्त्री० తేయాకు; తేనీరు; టీ.

चार - वि० నాలుగు.

चारदीवारी - स्त्री० ప్రహారీగోడ.

चारपाई - स्त्री० खाट ; మంచము.

चारपाया - पुं० నాలుగు కాళ్ళ జంతువు - పశువు.

चारा - पुं० మేత; ఉపాయము; గతి.

चाल - स्त्री० నడక ; నడత ; నడవడి ; ఆచారము.

चाल-चलन - पुं० ఆచరణ; నడత.

चाल-ढाल - स्त्री० వ్యవహారము; ప్రవర్తన.

चाल-बाज - वि० ధూర్తుడు; వంచకుడు.

चालान - पुं० వస్తువుల పట్టి ; చలాను.

चाव - पुं० రుచి; ఉత్సాహము; అనురాగము; ఆసక్తి

चावल - पुं० బియ్యము.

चाशनी - स्त्री० బెల్లం పాకము లేక పంచదార పాకము.

चालीस - पुं० నలుబది ; 40.

चालीसा - पुं० నలుబది దినముల కాలము; మండలము; నలుబది వస్తువుల సమూహము; నలుబది పద్యముల సంకలనము.

चाह - स्त्री० కోరిక; ఆసక్తి; ఆవశ్యకత; గౌరవము.

चाहक - पुं० కోరువాడు; కోరికగలవాడు; ప్రేమించువాడు.

चाहना - स०क्रि० కోరుట; ప్రేమించుట; కోరిక; ఆవశ్యకత.

चाहिए - अव्य० వలయును; కావలయును; తగును.

चिंघाडना-अ०क्रि० ఘీంకరించుట(ఏనుగు) పెద్దగా కేకవేయుట.

चिंतनीय - वि० ఆలోచించదగిన; చింతించ దగిన.

चिंता - स्त्री० ఆలోచన; భావన; విచారము.

चिक - स्त्री० వెదురు బద్దలతో తయారైన పరదా; కసాయివాడు.

चिकना-वि० నునుపైన; మృదువైన; స్నిగ్ధమైన; శుభ్రమైన ; సుందరమైన.

चिकनाई ; चिकनाहट-स्त्री० మృదుత్వము; నునుపు; నిగనిగ.

चिट - स्त्री० पुरजा ; చీటీ ; పీలిక.

चिटनवीस - पुं० చీటీలు వ్రాయువాడు, గుమస్తా.

चिट्ठा - पुं० జమఖర్చుల పుస్తకము.

चिट्ठी - स्त्री० खत ; ఉత్తరము.

चिडना - पुं० चिउडा ; అటుకులు.

चिडिया - स्त्री० పక్షి; పిట్ట.

चिडिया खाना - पुं० జంతు ప్రదర్శనశాల.
चिडीमार - पुं० बहेलिया ; బోయవాడు; పక్షుల వేటగాడు.
चिढ - स्त्री० ఏవగింపు; విరక్తి; అసహ్యము; క్రోధము.
चिढना-अ०क्रि० కోపముతో మండిపడుట; కోపపడుట.
चिढाना - स०क्रि० విసిగించుట; కోపము వచ్చునట్లు చేయుట; వెక్కిరించి కోపము కలిగించుట.
चित - पुं० మనస్సు; చిత్తము; वि० వెలికిలిగా పడిన.
चिता - स्त्री० చితి; స్మశానము; ప్రోగు.
चितेरा - पुं० चित्रकार ; చిత్రకారుడు.
चित्त - पुं० మనస్సు; హృదయము; చిత్తము.
चिथडा - पुं० చింపిరిగుడ్డ.
चिनगारी - स्त्री० నిప్పురవ్వ.
चिन्ह - पुं० గురుతు; ముద్ర.
निन्हारी - स्त्री० పరిచయము; ఎరుక.
चिपकना - अ०क्रि० అంటుకొనుట; లీనమగుట.
चिपकाना -स०क्रि० అంటించుట; లగ్నము చేయుట.
चिपटना - अ०क्रि० चिपकना ; అంటుకొనుట.
चिबुक - पुं० ठोडी ; గడ్డము.
चिमटा - पुं० పట్టుకారు ; పట్కారు.
चिमटाना - स०क्रि० అతికించుట; కౌగిలించుకొనుట.
चिमनी - स्त्री० పొగగొట్టము.
चिर - वि० చాలకాలపు.
चिराग - पुं० దీపము.
चिराग बढाना - मु० దీపమును ఆర్పుట.
चिरागदान - पुं० दीवट ; దీపపుశమ్మె.
चिलचिलाना -अ०क्रि० ఎండ మిటమిటలాడుట.
चिलम - स्त्री० చిలుముగొట్టము.
चिलमन - स्त्री० चिक ; వెదురు బద్దల పరదా.
चिल्लाना - अ०क्रि० అరచుట; బిగ్గరగా కేకవేయుట.
चिल्लाहट - स्त्री० గోల; అరుపు; సందడి; గలభా.
चिहुँकना - अ०क्रि० పక్షులు అరచుట; పక్షులు కూయుట.
चींटा - पुं० चिउँटा ; గండుచీమ.
चींटी - स्त्री० చిన్న చీమ.
चीक - स्त्री० చీత్కారము; పెద్ద అరుపు.
चीख - स्त्री० అరుపు; కేక.
चीखना - अ०क्रि० అరచుట; కేకవేయుట;

सं०क्रि० రుచి చూచుట.
चीख-पुकार - स्त्री० అల్లరి; గలభా.
चीज - स्त्री० వస్తువు; సొమ్ము; ఆభూషణము; విషయము; సామగ్రి.
चीता -पुं० చిరుతపులి; वि० ఆలోచింప బడిన.
चीत्कार - पुं० పెద్దకేక; చీత్కారము.
चीना-बादाम - पुं० मूंग-फली; వేరుశనగ.
चीनिया - वि० చైనాదేశమునకు సంబంధించిన.
चीनिया-बादाम - पुं०दे० चीना-बादाम.
चीनी-स्त्री० పంచదార ; वि० చైనాదేశమునకు సంబంధించిన.
चीर - पुं० వస్త్రము; చెట్టు బెరడు; నార చీరము. स्त्री० చీలుడు; కోత.
चीरना - सं०क्रि० చీల్చుట; కోయుట.
चील - स्त्री० గ్రద్ద.
चुंगी - स्त्री० సుంకము; పన్ను; చిటికెడు పదార్థము.
चुंबक - पुं० సూదంటురాయి.
चुंबित - वि० తాకబడిన; ముద్దుపెట్టబడిన.
चुंबी - वि० ముద్దుపెట్టుకొనువాడు; తాకువాడు.
चुआई - स्त्री० బొట్లు బొట్లుగా కారుట; కారుడు.
चुआना - अ०क्रि० కారునట్లు చేయుట.
चुकना - अ०क्रि० ముగియుట; తీరుట; బాకీ లేకపోవుట; పొరబడుట.
चुकाई - स्त्री० పరిష్కారము; ముగింపు.
चुकाना - सं०क्रि० (బాకీ) తీర్చుట; ముగించుట; పరిష్కరించుట.
चुगना - सं०क्रि० (పక్షులు) గింజలు ముక్కుతో తీసుకుని మ్రింగుట లేక తినుట.
चुगलखोर - पुं० కొండెములు చెప్పువాడు.
चुगलखोरी - स्त्री० కొండెములు చెప్పుట.
चुगली - स्त्री० కొండెము; చాడీ.
चुटकी लेना - मु० मजाक करना; వేళాకోళమాడుట.
चुटकुला - पुं० హాస్యోక్తి; వింతమాట.
चुनना - सं०क्रि० ఏరుట; ఎన్నుట; క్రమముగా సర్దుట; కుచ్చెళ్ళు పెట్టుట.
चुनरी - स्त्री० అద్దకపు చీర; కలంకారి చీర; ఒక విధమగు రత్నము.
चुनवाना - सं०क्रि० ఏరించుట; ఎన్నుకొనునట్లు చేయుట.
चुनांचे - अव्य० इसलिए ; కాబట్టి; కనుక.
चुनाव - पुं० ఎన్నిక.
चुनौती-स्त्री० ललकार ; సవాలు; ఛాలెంజి.
चुप - स्त्री० మౌనము; वि० మెదలకుండా ఉన్న; మౌనము వహించిన.

चुपकी - स्त्री० चुप्पी ; మౌనము.

चुपचाप-क्रि०वि० మెదలకుండా; నిశ్శబ్దముగా.

चुप्पा - वि० మితభాషి; తక్కువ మాటాడు వాడు.

चुप्पी - स्त्री० మౌనము.

चुप्पी साधना - मु० మౌనము వహించుట.

चुभना - अ०क्रि० గ్రుచ్చుకొనుట; నాటు కొనుట; చొచ్చుట; లీనమగుట.

चुभाना ; चुभोना - स०क्रि० గ్రుచ్చుట; చొప్పించుట; నాటుట.

चुम्मा - पुं० चूमा ; చుంబనము; ముద్దు.

चुलबुलाना - अ०क्रि० ఒయ్యారము పోవుట; ఒయ్యారపు చేష్టలు చేయుట.

चुल्लू - पुं० చార; चुल्लूभर ; చారెడు.

चुल्लू भर पानी में डूब मरना - मु० సిగ్గుతో కుమిలిపోవుట.

चुवाना-स०क्रि० బొట్టుబొట్టుగా కార్చుట.

चुसकी - स्त्री० పీల్చుట; గుటక మెల్లిమెల్లిగా పీల్చి త్రాగుట.

चुस्त - वि० చురుకైన; చాకచక్యముగల.

चुस्ती - स्त्री० చురుకుదనము; జాగరూకత; చాకచక్యము.

चुहलबाज - वि० పరిహాసము చేయువాడు; వేళాకోళమాడువాడు.

चुहलबाजी - स्त्री० పరిహాసము.

चूँकि - क्रि०वि० क्योंकि ; ఎందుకనగా; ఏలననిన.

चूक - स्त्री० పొరబాటు; తప్పు.

चूकना-अ०क्रि०పొరబడుట; గురి తప్పుట; తప్పిపోవుట.

चूडा-पुं० శిఖరము; జుట్టుముడి; కంకణము.

चूडी - स्त्री० చేతి గాజు.

चूडीदार - वि० గాజువలె గుండ్రని; గాజులు ధరించియున్న.

चूना - पुं० సున్నము; अ०क्रि० కారుట.

चूनी - स्त्री० మెతుకు; కెంపుతునక.

चूमना - स०क्रि० ముద్దుపెట్టుకొనుట.

चूमा - पुं० चुम्मा ; చుంబనము; ముద్దు.

चूर - पुं०చూర్ణము; రంపపుపొట్టు; దుమ్ము; वि० మదించిన; మత్తెక్కిన; నిమగ్నమైన; చూర్ణింపబడిన.

चूरना - पुं० చూర్ణించుట; పొడిచేయుట.

चूल्हा - पुं० పొయ్యి.

चूषण - पुं० चूसना ; పీల్చుట.

चूसना - स०क्रि० పీల్చుట; పిండుట.

चूहा - पुं० ఎలుక.

चूहादान - पुं० ; **चूहादानी** - स्त्री०ఎలుకల బోను.

चेचक-स्त्री० शीतला ; మశూచి రోగము.

चेतन - पुं० ప్రాణి; జీవి; वि० చైతన్యముగల.

चेतनता - स्त्री० చైతన్యము; జ్ఞానము.

चेतना - स्त्री० తెలివి; జ్ఞానము; చైతన్యము; अ०क्रि० స్పృహలోనుండుట; स०क्रि० ఆలోచించుట.

चेतावनी - स्त्री० तम्बीह ; హెచ్చరిక.

चेप - पुं० జిగురుగానుండు రసము.

चेरी - स्त्री० దాసి.

चेला - पुं० శిష్యుడు.

चेली - स्त्री० శిష్యురాలు.

चेहरा - पुं० ముఖము; ముందు భాగము.

चैत - पुं० చైత్రమాసము.

चैन - पुं० విశ్రాంతి; సుఖము; శాంతి.

चोकर - पुं० తవుడు; చిట్టు; పొట్టు.

चोखा - वि० విశుద్ధమైన; నిజాయతీగల; పదునైన అందమైన; వంకాయ బజ్జి.

चोंगा - पुं० గొట్టము; టెలిఫోను గొట్టము.

चोंच - स्त्री० పక్షుల ముక్కు.

चोट - स्त्री० దెబ్బ; గాయము; దెప్పిపొడుపు.

चोटी - स्त्री० శిఖ; జుట్టు; జుట్టుముడి.

चोदक - पुं० తోలువాడు; ప్రేరేపించువాడు.

चोदन - पुं० తోలుడు; ప్రేరణ.

चोदना - स्त्री० ప్రేరణ; स०क्रि० సంభోగించుట.

चोर - पुं० దొంగ.

चोर-बाजार - पुं० దొంగవ్యాపారము; దొంగ మార్కెట్టు.

चोरा-चोरी - क्रि०वि० దొంగచాటుగా; రహస్యముగా.

चोरी - स्त्री० దొంగతనము.

चौंक-स्त्री० ఉలికిపాటు; బెదురు; త్రుళ్ళింత.

चौंकना - अ०क्रि० ఉలిక్కిపడుట; బెదురుట; త్రుళ్ళిపడుట.

चौंधियाना - अ०क्रि० కన్నులు (ప్రకాశము వలన) మిరుమిట్లుగొలుపుట.

चौंसठ - वि० అరువది నాలుగు; 64 సంఖ్య.

चौक - पुं० నాలుగు వీధుల కూడలి.

(चंडाल) चौकडी - मु० రౌడీ గుంపు.

चौकन्ना - वि० सावधान ; భద్రముగా; జాగ్రత్తగల.

चौकस - वि० జాగ్రత్తపడిన; కట్టుదిట్టము గల.

चौकसी - स्त्री० జాగరూకత; అప్రమత్తత.

चौकी -स्त्री० నలుచదరపు చిన్న కొయ్య పలక; పీట లేక బల్ల; కాపలా; పోలీసుస్టేషను; పన్ను వసూలు చేయు చావడి లేక స్థానము.

चौकीदार - पुं० కాపలా మనిషి; పహరా కాయు జవాను.

चौकोन - वि० నాల్గుకోణములు గల.

चौखट - स्त्री० గడప; దర్వాజా చట్రము.

चौगुना -वि०నాలుగు రెట్లు; నాలుగింతలైన.

चौडा - वि० వెడల్పు గల.

चौडाई - स्त्री० వెడల్పు.

चौथा - वि० నాల్గవ.

चौथाई - स्त्री० నాల్గవ భాగము.

चौपाया - पुं० जानवर ; పశువు.

चौपाल - पुं० పదిమంది కూర్చుండు చోటు; రచ్చ చావడి.

चौबीस - वि० ఇరువదినాలుగు ; 24 సంఖ్య.

चौमंजिला - वि० నాలుగు అంతస్తులు గల.

चौमास - पुं० వర్షాకాలము.

चौमुख - वि० నలువైపుల.

चौरास्ता - पुं० चौराहा ; నాల్గువీధులు కలియు చోటు.

चौरा - पुं० అరుగు; రచ్చచావడి; సాధువుల సమాధిపైని వేదిక.

चौराहा - पुं०दे० चौरास्ता.

चौहत्तर - वि० డెబ్బదినాలుగు; 74 సంఖ్య.

च्युति - स्त्री० पतन ; పతనము; స్ఖలనము; భ్రష్టత; లోపము.

छ

छँटाना - स०क्रि० दे० छँटवाना.

छंद - पुं० ఛందము; బంధము; కపటము; పద్యము.

छः - वि० ఆరు; 6 సంఖ్య.

छकना - अ०क्रि० తృప్తిగానొందుట; మోస పోవుట; భ్రాంతి నొందుట; మత్తులో నుండుట.

छछूँदर - पुं० చుంచెలుక.

छजना - अ०क्रि० శోభిల్లుట; సరిపడుట; తగుట.

छटपटाना - अ०क्रि० బాధలో విలవిలా తన్నుకొనుట.

छटांक - स्त्री० ఒక పాతతూకము; అయిదు తులముల తూనిక (రాయి)

छटा - स्त्री० ప్రకాశము; తేజస్సు; శోభ.

छठा - वि० ఆరవ.

छठी - स्त्री० శిశువు పుట్టిన ఆరవరోజున జరుగు పూజ.

छठीबरही - स्त्री० सालगिरह ; పుట్టిన రోజు పండుగ.

छड - स्त्री० ఇనప చువ్వ; వెదురు చువ్వ.

छडा - पुं० కాలికడియము वि० ఒంటరిగా నున్న; ఏకాకి.

छडी - स्त्री० బెత్తము; చువ్వ.

छत - स्त्री० ఇంటికప్పు; पुं० గాయము.

छतरी - स्त्री० छाता ; గొడుగు.

छत्रपति - पुं० రాజు.

छन - पुं० క్షణము.

छनछनाना-अ०क्रि० వేడి పెనము మీద నీటి బొట్టు పడుట వలన చుంయ్యి మనుట.

छन्न - वि० కప్పబడిన; దాచబడిన.

छपना - अ०क्रि० అచ్చుగుట; గురుతిడబడుట.

छपरी - स्त्री० झेंपडी ; గుడిసె.

छप्पन - वि० ఏబదియారు; 56 సంఖ్య.

छप्पर - पुं० ఇంటికప్పు; చూరు.

छबि - स्त्री० దీప్తి; శోభ.

छबीला - वि० సుందరమైన; సొగసైన.

छब्बीस - स्त्री० ఇరువదియారు ; 26 సంఖ్య.

छरहरा - वि० పలచని; అందమైన శరీరముగల; చురుకైన స్ఫూర్తిగల.

छल - पुं० దగా; మోసము; కపటము.

छलकना - अ०क्रि० తొణకుట; చిందుట.

छल कपट - पुं० మోసము; కపటము.

छलकाना - स०क्रि० తొణికించుట; చిందించుట.

छलनी - स्त्री० జల్లెడ.

छलहाई - वि० स्त्री० चालबाज ; వంచకురాలు; మోసగత్తె.

छलहाया - वि० पुं० छली ; వంచుకుడు; దగాకోరు.

छलाँग - स्त्री० కుప్పిగంతు.

छलाई - स्त्री० పన్నుగడ; దగా.

छल्लेदार - वि० ఉంగరములు తిరిగిన జుట్టుగల.

छाँदस - वि० ఛందస్సుకు సంబంధించిన; వేద సంబంధమైన पुं० చాందసుడు; బ్రాహ్మణుడు; ఛాందస బ్రాహ్మణుడు.

छाँह - स्त्री० छाया ; ఛాయ; ప్రతిబింబము; నీడ; ఆశ్రయము.

छाकना - अ० क्रि० మత్తువైకములో నుండుట; తృప్తినొందుట; తల దిమ్మెక్కుట; కలతజెందుట.

छागल - पुं० बकरा ; మేకతోలుతో చేయబడిన వస్తువు; स्त्री० కాలిపట్టా - ఒక విధమగు కాలినగ.

छाछ - स्त्री० మజ్జిగ.

छाता - पुं० గొడుగు; తేనెతుట్టె; వక్షస్థలపు కొలత.

